# సినర్జీన్ ఫార్మాలో గాయపడిన కార్మికుడు చికిత్స పొందుతూ మృతి..

## రు”కోటి నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన సిఐటియు నాయకులు గని శెట్టి.




**పరవాడ (పెన్ పవర్ )ఆగస్టు 24**
జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లోని సినర్జీన్ యాక్టివ్ ఇన్ గ్రేడియట్స్ ఫార్మ కంపెనీలో రియాక్టర్ లీకైన ఘటనలో తీవ్రంగా గాయపడిన కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. వీరిలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఒబోన్ కేహు విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రు” కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. వలస కార్మికులకు ఏ విధమైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కార్మికుని మృతదేహాన్ని స్వరాష్ట్రానికి చేర్చాలని నష్ట పరిహారం చెల్లించాలని గాయపడ్డ కార్మికుల ముగ్గురికి మెరుగైన వైద్య సేవలు అందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గంజాయి దందాపై ఉక్కుపాదం





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,అగస్టు 24**
గంజాయి దందాపై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. గిరిజన ప్రాంతాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారు.గంజాయి అక్రమార్కులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారు.గంజాయి సాగు, వినియోగంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. గంజాయి మాదక ద్రవ్యాల వినియోగం వలన సమాజంలో ఏర్పడే దుష్ప్రభావాలపై అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. గంజాయి సాగును విడిచి పెట్టిన రైతులకు అధికారులు ఉద్యానవన తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు. వివిధ రకాల పండ్ల మొక్కలు, సిల్వర్ ఓక్, మొక్కలను పంపిణీ చేస్తున్నారు. 2019 నుండి 2024 వరకు 1230 కేసులు నమోదు చేసి 1,94,806 కేజీల గంజాయిని సీజ్ చేసారు. 2019 సంవత్సరంలో 119 కేసులు నమోదు చేసి 19,294 కిలోల గంజాయిని పట్టుకుని 406 మందిని అరెస్టు చేసారు. 2020లో 174 కేసులలో 30,101 కిలోలు గంజాయిని పట్టుకుని 491 మందిపై కేసులు పెట్టారు. 2021 లో 238 కేసులు నమోదు చేసి 65,636 కిలోల గంజాయిని సీజ్ చేసి 790 మందిపై కేసులు పెట్టారు.2022 లో 244 కేసులు పెట్టి 39,784 కిలోల గంజాయిని,3.35 కిలోల లిక్విడ్ గంజాయిని పట్టుకుని 1001 మందిపై కేసులు పెట్టారు.2023లో 263 కేసులలో 20,899 కిలోలు గంజాయిని 16.73 కిలలో లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని 1116 మంది పై కేసులు నమోదు చేసారు. 2024 లో ఆగస్టు 21వ తేదీ వరకు 192 కేసులు నమోదు చేసి 11,090 కిలోల గంజాయి, 88.15 కిలోల లిక్విడ్ గంజాయిని పట్టుకుని 748 మందిపై కేసులు పెట్టారు.



**100 రోజుల కార్య చరణ ప్రణాళిక:**
గంజాయి నిర్మూలనలో భాగంగా అధికారులు 100 రోజులు కార్య చరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు.ఈ ఏడాది జూన్ 12 నుండి ఆగస్టు 22 వరకు 62 కేసులు నమోదు చేసి 4386.85 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు.234 మంది అక్రమార్కులపై కేసులు పెట్టారు.పాడేరు మండలంలో 6 కేసులు హుకుంపేట 1,అరుకు వ్యాలీ 1,అనంతగిరి 5, డుంబ్రిగుడ 1,జి.మాడుగుల 5, ముంచంగిపుటుట 2, పెదబయలు 4,చింతపల్లి 6, అన్నవరం 5, జి.కె. వీధి 5, సీలేరు 1, కొయ్యూరు 3, మారేడుమిల్లి 3, చింతూరు 6, మోతుగూడెం 6, డొంకరాయిలో 2 కేసులు నమోదు చేసారు. గంజాయి నిర్మూలపై జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించినపుడు గంజాయి సాగు నిర్మూలనపై గిరిజనులకు అవగాహన కల్పించాలని సూచనలు చేస్తున్నారు. గంజాయి సాగు విడిచిపెట్టిన రైతులకు సిల్వర్ ఓక్, సీతాఫలం, జీడిమామిడి, ఆపకాడో, మెరింగా, డ్రాగన్ ఫ్రూట్ ఆరంజ్, మామిడి మొక్కలు పంపిణీ చేస్తున్నారు. గత ఏడాది కాలంలో ఏజెన్సీలో గిరిజన రైతులకు 3 లక్షల 86 వేల 772 మొక్కలు పంపిణీ చేయగా 4వేల 198 ఎకరాల్లో రైతులు మొక్కలు నాటారు.రైతులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

### తెరపల్లిలో తెల్లరాయి క్వారీతో

# తమ బ్రతుకులు తెల్లారిపోతున్నాయి

## గగ్గోలు పెడుతున్న గ్రామస్తులు







చింతపల్లి ఆగస్టు 24 పెన్ పవర్ : – తెల్లరాయి క్వారీతో తమ బ్రతుకులు తెల్లారిపోతున్నాయని తెరపల్లి గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. తెల్లరాయి గ్రానైట్ క్వారి త్రవ్వకాల వలన గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్తులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెల్ల రాయి గ్రానైట్ క్వారీ త్రవ్వకాల కారణంగా తమ గృహాలు బీటలు వారడమే గాక, త్రాగునీటి జలాలు కలుషితమై అంతుబట్టని వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇందులో భాగంగా అనేకమంది పక్షవాతానికి గురైన సందర్భాలు ఉన్నాయన్నారు. కలుషిత నీటి వలన అనేకమంది మలేరియా, డయేరియా, ఇతర నీటి సంబంధ వ్యాధుల బారిన పడి ఇబ్బంది పడుతున్నారన్నారు. రక్షిత త్రాగునీటిని కల్పించమని అడుగుతున్న గిరిజనుల గోడు పట్టించుకోని ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ ఏరియాలో గ్రానైట్ త్రవ్వకాలకు అనుమతులు ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. ఈ క్వారీ వలన ఇప్పటివరకు ఎంతోమంది మృత్యువాత పడ్డారన్నారు. త్రాగునీటి వనరులు కలుషిత కావడమే గాక, క్వారీ త్రవ్వకాల వలన వచ్చే మట్టి వరుసపు నీటితో పంట పొలాలను ముంచెత్తి పంటలను నాశనం చేస్తుందని, ప్రతి ఏటా ఇదే విధంగా జరుగుతున్నా , సమస్య పరిష్కారానికి క్వారీ యాజమాన్యం ఇటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు అడిగినా క్వారీ నిర్వాహకులు తమ గోడు వినడం లేదన్నారు. నష్టపరిహారాన్ని సైతం నాలుగేళ్లుగా చెల్లించలేదన్నారు. ఎన్నిసార్లు అడిగినా క్వారీ వద్ద ఉండే ఉద్యోగులు మాట దాటవేస్తున్నారని, అసలైన యజమానులు క్వారీ వద్దకు రాకుండా ఫోన్ల ద్వారానే మాట్లాడి మమ అనిపిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. క్వారీ వద్ద ఉన్న ఉద్యోగుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఒక దశలో క్వారీ కి సంబంధించిన భవనాలకు తాళాలు వేసేందుకు సైతం సిద్ధపడ్డారు. ఈ దశలో అక్కడికి చేరుకున్న జనసైనికులు ఉల్లి సీతారాం, వంతల బుజ్జిబాబు, కిముడు కృష్ణమూర్తి (పండు) లు చొరవ తీసుకుని క్వారీ నిర్వాహకులతో చర్చలు జరిపారు. క్వారీ అసలైన యజమాని వచ్చి బాధితులకు సరైన సమాధానం చెప్పాలని నిర్వాహకులను వారు నిలదీశారు. దీంతో నిర్వాహకులు యజమానులకు ఫోన్లు చేసి సమస్యను వివరించడంతో వారు సోమవారం తెరపల్లి వచ్చి గ్రామస్తుల సమస్యల పరష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి పారిశ్రామికవేత్త కంపెనీలలో పూర్తి సేఫ్టీ పద్ధతులను పాటించాలి

## రాష్ట్ర హోమ్ శాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత









**అనకాపల్లి(పెన్ పవర్) ఆగస్టు 24**
అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో 17 మంది మరణించడంతో పాటు 20 మందికి తీవ్ర గాయాలు, 18 మందికి స్వల్ప గాయాలు కావడం దురదృష్టకరమైన సంఘటన అని రాష్ట్ర హోమ్ శాఖ మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత అన్నారు. పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్తల సంఘాల సభ్యులు , జిల్లా అధికారులతో పరిశ్రమలలో ఉద్యోగుల భద్రత, పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదలపై తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై శనివారం ఉదయం జీవీఎంసీ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హోం శాఖా మంత్రి మాట్లాడుతూ ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటన జరిగిన తదుపరి ఇలాంటి సమావేశం నిర్వహించుకోవడం బాధాకరమన్నారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమై ప్రతిక్షణం పర్యవేక్షిస్తూ బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫైర్ సిబ్బంది ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఎంత శ్రమించారనేది తెలిపారు. బల్క్ డ్రగ్స్ పరిశ్రమలలో రియాక్టర్ వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇలా జరగకుండా ఉండాలంటే ప్రతి పారిశ్రామికవేత్త వారి కంపెనీకి సంబంధించి పూర్తి సేఫ్టీ పద్ధతులు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేఫ్టీ కిట్స్ కూడా లేని పరిశ్రమలు ఉన్నాయని, అధికారులు తనిఖీలు నిర్వహించి అటువంటి కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన అనంతరం విధులు లోకి తీసుకోవాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలుగా మారే పరిస్థితి వస్తుందని, ప్రతి పారిశ్రామికవేత్త ఎస్ఓపి పాటించాలన్నారు. నిన్న జరిగిన సంఘటన చివరిదిగా ఉండాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పారిశ్రామికవేత్తలు సేఫ్టీ పద్ధతులను పాటించాలన్నారు. ఏ ఒక్కరూ ప్రాణం నష్టపోకూడదని అందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని మంత్రి కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా అధికారులు స్పందించడం జరిగిందని, సంఘటన జరిగిన 24 గంటలలోపే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల సభ్యులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను ఎక్స్ గ్రేషియా గా అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తీవ్ర గాయాలైన 20 మందికి ఒక్కొక్కరికి 50 లక్షలు చొప్పున, స్వల్ప గాయాలైన 18 మందికి ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.

వైద్యం పొందుతున్న ఉద్యోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి రెడ్ మరియు ఆరెంజ్ జోన్ లో ఉండే కంపెనీలను ఈ కమిటీ పరిధిలోకి తీసుకు వస్తామన్నారు. ప్రతి కంపెనీలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్న సమయంలో అలారం ఏర్పాటు, మాక్ డ్రిల్స్ నిర్వహణ, అవసరమైన ఉద్యోగులకు సేఫ్టీకిట్స్ అందుబాటులో ఉంచాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. జిల్లా అధికారులు, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి సమీక్ష నిర్వహించి, మంత్రులకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ఒకపక్క ఇండస్ట్రీస్ రావాలి,అదే సమయంలో సేఫ్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనాసరే ప్రాపర్ ఎస్ఓపీ ఫాలో అయితే ఇటువంటి సంఘటనలు జరగవు అన్నారు. అవసరమైన టెక్నాలజీస్ ను అడాప్ట్ చేసుకుని, స్మెల్ ను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి, లీకేజీలను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి.. ఇండస్ట్రీస్ మేనేజ్ మెంట్ లు కూడా లేటెస్ట్ టెక్నాలజీలను వినియోగించుకోవాలన్నారు. ఆలోచన విధానంలో మార్పులు రావాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం పరిశ్రమల శాఖలో ఉన్నవారికి సరైన స్థాయిలో ట్రైనింగ్ అవసరమన్నారు. అదేవిధంగా అన్ని ఫ్యాక్టరీలలో నాలుగు రోజులు పాటు ఉద్యోగుల విషయంలో ట్రైనింగ్ ఇస్తే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావన్నారు.జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ “ప్రతీ పరిశ్రమ తమ భద్రతా ప్రమాణాలను సమీక్షించుకోవాలన్నారు” ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్ వల్ల అనేక సమస్యలు తొలగుతాయని తెలిపారు. ప్రతీ పరిశ్రమలో ప్రమధాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, అనుకోని సంఘటన జరిగినప్పుడు చేపట్టవలసిన చర్యలు గురించి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. జిల్లా సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరిశ్రమలను తరచూ తనిఖీ చేస్తామని తెలిపారు.శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబులు తమ తమ అభిప్రాయాలను, సూచనలను, పారిశ్రామికవేత్తలకు, అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమాదాలలో ”జీరోజోన్” గా ఉండేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చివరగా అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో మరణించిన 17 మంది ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, పరిశ్రమల శాఖ, బ్రాయిలరర్స్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఏపీఐఐసీ అధికారులు, వివిధ పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్త సంఘ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏదో సాధించేయాలని ఇంకేదో చేస్తున్నారు

**ప్రచారం కోసం తెగ తాపత్రయ పడుతున్నారు -వై.యస్ జగన్ పై తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విమర్శ**

**ఎక్కువమంది బాధితులు ఉన్న మెడికవర్ ఆస్పత్రికి వెళ్లేందుకు జగన్ కు తీరిక లేదు**

**కానీ "కోడిగుడ్ల శాఖ" మాజీ మంత్రి ఇంటికి వెళ్లి ఫ్యామిలీ ఫోటోలు, సెల్ఫీలతో జగన్ పైశాచిక ఆనందం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 24 గంటల్లో పూర్తిస్థాయిలో స్పందించారు -అయినా పులివెందుల ఎమ్మెల్యే సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు**

**మెడికవర్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శిం చిన తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**విశాఖ వచ్చి కూడా తమను జగన్ పరామ ర్శించక పోవడం పట్ల బాధితుల ఆక్షేపణ**

**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 24**

అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా మీడియా ముందుకు రాని వైయస్ జగన్మోహన్ రెడ్డి.అధికారం పోయిన తర్వాత ప్రచారం కోసం తెగ తాపత్రయపడు తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అందుకే ఏదైనా సందర్భం వస్తే చాలు కూటమి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే చందంగా పులివెందుల ఎమ్మెల్యే జగన్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం ఉదయం బి.వి.రామ్.. వెంకోజిపా లెంలో ఉన్న మెడికవర్ ఆస్పత్రిలో ఫార్మా ప్రమాద బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. బాధితులందరూ త్వరగా కోలుకుని ఇంటికి క్షేమంగా చేరుకోవాల ని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రంలో అరాచకం సృష్టించిన వైయస్ జగన్ హయాంలో ఎల్జి పాలిమర్స్ ఘటన సంభవించినప్పుడు.. కేవలం విశాఖ విమానాశ్రయానికి మాత్రమే పరిమితమై పాలిమర్స్ యాజమాన్యాన్ని పిలిపించి నష్ట పరిహారం ప్రకటించి.. కనీసం మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారన్నారు. ఎల్జి పాలిమర్స్ ఫ్యాక్టరీ ఉన్న ఆర్.ఆర్. వెంకటాపు రంలో ఆస్పత్రి నిర్మిస్తామని చెప్పి ఆ విషయం గాలికి వదిలేసారన్నారు. ఇప్పటికీ అనేకమంది ఎల్జి పాలిమర్స్ బాధితులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని బి.వి.రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే తరహాలో ఇటీవల అచ్యుతాపురం స్పెషల్ ఎకనామిక్ జోన్ లో దుర్ఘటన సంభవించినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 24 గంటలు పూర్తికాకముందే.. మెడికవర్ హాస్పిట ల్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేజీహెచ్ మార్చురీ వద్దకు చేరుకుని బాధితుల కన్నీటిని తుడిచే ప్రయత్నం చేశారన్నారు. ఇదే క్రమంలో మృతి చెందిన బాధితుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్షలు, గాయాల



పాలైన వారికి 25 లక్షలు నష్టపరిహారాన్ని ప్రకటించారన్నారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందే విధంగా ఆదేశాలను జారీ చేశారన్నారు. మరోవైపు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి పరామర్శించి.. మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ తర్వాత ప్రమాదం సంభవించిన ఫ్యాక్టరీకి చేరుకొని మళ్లీ ఇటువంటి దుర్ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని యంత్రాంగా నికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అదే రోజు సాయంత్రం బాధితుల ఖాతాల్లోకి కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని జమ చేశారన్నారు.ఇంత చేస్తున్నా ఇంకా ఏదో చేసేయలేదని సైకో జగన్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రమాదం సంభవించిన మూడో రోజున తీరికగా విశాఖ ఎయిర్ పోర్ట్ కు చేరుకుని అనకాపల్లిలో కొందరు బాధితులను మొక్కుబడిగా పరామర్శించార న్నారు. ప్రభుత్వం నుంచి ఏ విధంగా సహాయం అందుతోందని చికిత్స పొందుతున్న బాధితుల ను జగన్ ప్రశ్నించగా.మెరుగైన వైద్యం అందు తుందని అటు నుంచి సమాధానం రావడంతో ఎలా స్పందించాలో తెలియని జగన్ చిరునవ్వులు చిందించారని ఎద్దేవా చేశారు. మరోవైపు అత్యధిక మంది బాధితులు విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. కానీ సైకో జగన్ ఆ బాధితులను పరామర్శించకుండా.."కోడిగుడ్ల శాఖ" మాజీ మంత్రి గుడివాడ అమర్ ఇంటికి వెళ్లి ఫ్యామిలీ ఫోటోలు, సెల్ఫీలు తీసుకొని పైశాచికానందం పొందారన్నారు. ఇటువంటి మానసిక రోగి జగన్ కు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అరత ఏమాత్రం లేదన్నారు. ప్రజలు సైకో పాలనతో విసిగిపోయి పాతాళానికి తొక్కేసినా.. ఏదో సాధించేయాలన్న ఆత్రుతతో ఇంకేదో చేస్తున్నారని బి.వి.రామ్ దుయ్యబట్టా రు. కూటమి ప్రభుత్వం స్పందించిన తీరు పట్ల బాధిత కుటుంబాల హర్షం ప్రమాదం నేపథ్యం లో తమ కుటుంబాలను చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ఆదుకోవడం పట్ల బాధితులు కుటుంబాల హర్షం తెలిపారు. చికిత్స పొందుతున్న బాధితులుకు 50 లక్షలు చొప్పున పరిహారానికి సంబంధించి బాండ్లు ఇప్పటికే అందాయన్నారు. అంతేకాకుండా సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ వద్దకు చేరుకుని పరామర్శించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని , మరోవైపు జగన్ కేవలం అనకాపల్లి ఆసుపత్రికి వెళ్లి.. తమను పరామర్శించకపోవడం పట్ల ఆక్షేపణ వ్యక్తం చేశారన్నారు.బాధిత కుటుంబాలను పరామ ర్శించిన వారిలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, డాక్టర్ కే. సురేష్ బాబు, మన్యం ధీరుడు నిర్మాత మరియు హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ, తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి.వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు. మెడికవర్ ఆసుపత్రి అడ్మిన్ డి.ఆచార్య, డాక్టర్ సిహెచ్. అరుణ్ కుమార్ వారి వెంట ఉన్నారు.

## హత్యాచారానికి గురైన మౌమితి ధేబనాథ్ కు మద్దతుగా భారీ ర్యాలీ

**మహిళల రక్షణకు చట్టాలలో సమూలమైన మార్పులు జరగాలి......**

**సన్ సైన్ స్కూల్ అధినేత ఆరవ సునీల్ కుమార్.....**







**నాతవరం పెన్ పవర్ (ఆగస్టు 24)**

మహిళల రక్షణకు చట్టాలలో సమూలమైన మార్పులు జరగాలని సన్ సైన్ స్కూల్ అధినేత అరవ సునీల్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో ఆగస్టు 9వ తేదీన జరిగిన ఆర్జికె ఏఆర్ ఆసుపత్రిలో అత్యాచారానికి గురైన మౌమిత ధేబనాథ్ కు సంఘీభావంగా సన్ సైన్ స్కూల్,శాంతినికేతన్,హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులచే నాతవరం గ్రామ సచివాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలకు రక్షణ ఎక్కడ..? గంజాయి ముఠాని అరెస్టు చేయాలి,మన సమాజాన్ని మనమే కాపాడుకోవాలని నినాదాలు చేస్తూ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది, సామాజిక కార్యకర్తలు పురవీధులలో నినాదాలు చేస్తూ బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా సన్ సైన్ స్కూల్ కరస్పాండెంట్ అరవ సునీల్ మాట్లాడుతూ కలకత్తాలో పీజీ ట్రైనీ డాక్టర్ పై జరిగిన దుష్ట,దుర్మార్గ, సామూహిక,రాక్షస,పైశాచిక క్రూర,హేయమైన చర్యకు బాధ్యులు ఎవరని ఆయన అన్నారు.ఎఫ్ ఐ ఆర్ నోట్ చేయకుండా,పంచినామా చేయకుండా,పోస్టుమార్టం నిర్వహిం చడం సీజేఐ చంద్ర చూడ్ కి ఆశ్చర్యానికి గురి చేసిందని ఆయన అన్నారు. మహిళల రక్షణ విషయంలో చట్టాలలో సమూలమైన మార్పులు జరగాలని అప్పుడే మహిళలకు రక్షణ కలుగుతుందని ఆయన అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కోకన్వీనర్ చేబ్రోలు సాల్మన్ రాజు,నర్సీపట్నం నియోజవర్గ బీసీ సంఘం అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా బీసీ సంఘం యువజన విభాగం అధ్యక్షులు లక్కోజు త్రిమూర్తులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**పర్యావరణహితంగా వేడుకలు నిర్వహించాలని హితవు**




**విశాఖ సిటి, పెన్ పవర్,ఆగస్టు 24 :**

గణేశ్ మండపాలు పెట్టేందుకు అనుమతులు తప్పనిసరని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. కలెక్టరేట్ మీటింగు హాలులో పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పొల్యూషన్ బోర్డులు జారీ చేసిన నిబంధనలను అందరూ పాటించాల్సిందేనని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితంగా వేడుకలను నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు. విగ్రహాల తయారీ, అలంకరణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు వాడొద్దని సూచించా రు. పీవోపీ విధానంలో అలంకరణ, ఇతర ప్రక్రియలను నిర్వహించవద్దన్నారు. చెరువులు, కాలువలు కలుషితం కాకుండా విగ్రహం పెట్టిన చోటే నిమజ్జనం చేసే విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. వాయు, శబ్ద, జల కాలుష్యం లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొందామని సమా వేశంలో భాగంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రజలు పర్యావరణహిత వేడుకల నిర్వహణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనుమతుల జారీకి కలెక్టరేట్లో సింగిల్ విండో డెస్కు,గణేశ్ మండపాలు పెట్టుకునేందుకు, ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అనుమతులు జారీ చేసేందుకు గాను కలెక్టరేట్లో సింగిల్ విండో డెస్కు ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల 25వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు, జీవీఎంసీ, విద్యుత్, పొల్యూషన్ తదితర విభాగాల అధికారులతో సింగిల్ విండో డెస్కు పని చేస్తుందని, అన్ని రకాల నిబంధనలను పాటించి అనుమతులు జారీ చేస్తారని స్పష్టం చేశారు. నిర్వాహకులు అనుమతులు తీసుకునే సమయంలోనే నిమజ్జ నం తేదీని తెలపాల్సి ఉంటుందని చెప్పారు. వాహనాలు, ప్రజలు తిరిగే రోడ్లపై మండపాలు పెట్టడానికి వీల్లేదని, ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ కలిగించకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. విగ్రహాలు తయారు చేసే యూనిట్లను అధికారులు సందర్శించాలని, అక్కడ పరిస్థితులను పరిశీలించాలని చెప్పారు.

# శవ రాజకీయాలు చేస్తున్నది కూటమే

**ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ**



**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 24 :**

శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారా యణ మీడియా సమావేశం లాసెన్స్ బే కాలనీ, కామత్ రెస్టారెంట్ ప్రక్కనగల బొత్స సత్యనారా యణ శాసన మండలి (ప్రతిపక్ష నాయకులు) క్యాంప్ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భం గా ఆయన మీడియా తో మాట్లాడారు ఫార్మా సిటీ కంపనీ దుర్ఘటనలో 17 మంది చనిపోగా 38 మందికి గాయాలు అయ్యాయి అన్నారు ఇది చాలా బాధాకరం అన్నారు వై.సి.పి అధ్యక్షుడు, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి బాధితు లకు పరామర్శ చేశారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వెళ్ళారు అన్నారు ఆయన ఆదేశాలు మేరకే మృతుల కుటుం బాలకు రు.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించామని చెప్పారు గాయ పడిన వారికి రూ లక్ష వంతున సాయం చేస్తామన్నారు పరి శ్రమలకు వ్యతిరేకం కాదుని స్పష్టం చేశారు వైఎస్ఆర్ హయంలోనే ఫార్మా సిటీ వచ్చిందిని గుర్తు చేశారు తరువాతి ప్రభుత్వాలు ఫార్మా సిటీ ప్రమాదాల నివారణ మీద దృష్టి సారించాలిని కోరారు ఘటన జరిగిన రోజు రాత్రి కూటమి నేతలు మంత్రి ఎమ్మెల్యేలు రాక పోవడం అన్యాయమన్నారు బాధిత కుటుంబీకులు టీవీలో వార్తలు చూసి వచ్చామని సాక్షాత్తు సిఎం చంద్ర బాబు నాయుడు వద్ద చెప్పారు అన్నారు ఎల్ జి పాలీ మర్స్ ఘటన రోజూ వైసిపి శ్రేణులు చేరుకున్నాం అన్నారు అది మాన వత్వం బాధ్యతన్నారు ఇటువంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాల్సింది పోయి రాజకీయం చేయడం అవివేకం అన్నారు వైసిపి డిమాండ్ తరువాతనే ప్రభుత్వం కోటి పరిహారం ప్రకటించారుని పేర్కొన్నారు ఘటన రోజే మాజీ ఎమ్మెల్యే కన్న బాబు బాధితులను పరామర్శించారన్నారు జిల్లా యంత్రాంగం ద్వారా కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు ఏదని ప్రశ్నించారు ప్రభుత్వం రెండు రకాలుగా స్పందించడంతో బాధి తులకు అప నమ్మకం కలుగుతుంది అన్నారు హత్యా రాజకీయాలు ఆపండని హితవు పలికారు వైసిపి ప్రభుత్వం హయాంలో సేఫ్టీ ఆడిట్ కోసం 2021 లోనే ఆదేశాలు ఇచ్చామన్నారు ఫ్యాక్టరీల శాఖ అధికారులు తనిఖీలు చెయ్యా ల్సిందే అని స్పష్టం చేశారు మీడియా సమావేశంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ నాయకులు కన్నబాబు గుడివాడ అమర్నాథ్,కరణం ధర్మశ్రీ రవిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనానికి స్థలం చూపించండి సారూ...!

**తహసిల్దార్ కు రేవళ్ల సర్పంచ్, టిడిపి నేతల వినతి**



కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు24:

ఎన్నో వినతులు, విజ్ఞప్తులు అనంతరం తమ గ్రామానికి ప్రాథమిక పాఠశాల మంజూరు చేయడంతో పాటు నూతన భవనానికి జిల్లా కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని చూపించాలంటూ మండలంలోని రేవళ్ళ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, పలువురు టిడిపి నేతలు శనివారం తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. రేవళ్లు గ్రామంలో స్కూలు కావాలని, కొత్త పాఠశాల భవనం మంజూరు చేయాలని కొన్ని ఏళ్ల తరబడి గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇటీవల గ్రామంలో పాఠశాల తాత్కాలిక ప్రాతిపదికన పునః ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే గ్రామానికి శాశ్వత పాఠశాలతో పాటు నూతన భవనాన్ని కూడా మంజూరు చేస్తానంటూ జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని తెలియజేస్తూ సర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి స్థానిక టిడిపి నేతలతో కలిసి శనివారం మండల తహసిల్దార్ వారికి స్కూల్ భవనం నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని సమగ్రా సర్వే చేసి స్థలం సేక సేకరణ చేయాలంటూ, అలాగే ఇప్పుడు తాత్కాలిక పాఠశాల నడుస్తున్న భవనం యొక్క స్థల స్థితిగతులను గుర్తించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు,అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీనుబాబు, స్థానిక టీడీపీ నేతలు బేతాళ అప్పారావు, మట్టపర్తి అప్పలరాజు, చవాకుల స్వామి,లోతా రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్మా విత్తనాలు పంపిణీలో అవకతవకలు లేకుండా చూడాలి

**టిడిపి మండల అధికార ప్రతినిధి మొట్టడం రామకృష్ణ**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 24**

రాజ్మా విత్తనాలు పంపిణీలో అవకతవకలు లేకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉంది ఉంది అని తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధి ఎం.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో మాదిరిగా రాజ్మావిత్తనాలు విచ్చలివిడిగా పంపిణీ చేసి అసలైన రైతాంగానికి విత్తనాలు సర్దుబాటు చేయలేకపోయారు. దీనివలన రైతుల ఉత్పత్తి గణనీయంగా తగ్గి ప్రతి ఏడాది విత్తనాల కోసం ప్రభుత్వంపై ఆధారపడాల్సి వస్తుంది.కావున వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిజమైన రైతులకు మాత్రమే రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం వలన దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. కొద్ది మంది రైతులు రాజ్మా విత్తుతామని తీసుకొని దళారులకు అమ్మకం జరుపుతున్నారు. దీనివలన ఎంత మొత్తంలో విత్తనాలు పంపిణీ చేసిన కృత్రిమకొరత అనేది కనిపిస్తుంది.కావున ఎవరైతే క్షేత్రస్థాయిలో పంట సేలుసిద్ధం చేసుకున్నారోవారికి మాత్రమే ఇస్తే విత్తనాలు సరిపడ గలవు.కావున అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి విత్తనాలు పంపిణీ చేయుటకు కూటమి నాయకులు సమక్షంలో పంపిణీ చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధి రామకృష్ణ మాజీ మండల ఉపాధ్యక్షుడు నూకరాజు బూత్ కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

### "డౌనూరు" 'గదబపాలెం " అభివృద్ధికి నిధులివ్వండి

**జడ్పీ చైర్ పర్సన్ కు వైసిపి నేతల వినతి**



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు24**

మండలంలోనిమారుమూలగల డౌనూరు, గదబపాలెం పంచాయతీల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నిధులిచ్చి సహకరించాలని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబు లు జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు జిల్లా పరిషత్ కార్యాలయం లో జడ్పీ చైర్ పర్సన్ సుభద్రను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ డౌనూరు, గదబపాలెం పంచాయతీల్లో ఎదురుకొంటున్న ధీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను, వాటి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. డౌనూరు పంచాయతీ మల్లవరం గ్రామం సమీపంలోనే ఎత్తైన కొండలు ఉన్నందున ప్రతి ఏడాది వర్షకాలం లో కొండ నీరు ప్రవాహంతో పక్కనే ఉన్న మల్లవరం గ్రామంలోకి వస్తుందటంతో గ్రామం అంతా జలమయమై ఇళ్లల్లోకి చేరి నివాసముండెందుకు తీవ్ర అవస్థలుపడుతున్నట్టు తెలిపారు. ఆయా కొండ దిగువన కనీసం 250 మీటర్లు గోడ నిర్మించాలని, శివారు గ్రామాలకు సి సి రోడ్లు, తాగునీరు కల్పించాలని కోరారు. అలాగే గదబపాలెం లో మంచినీటికి ఎప్పటినుండో బోర్ ఏర్పాటు చేయాలని,గ్రామం లో 250మీటర్లు సి సి రోడ్డు, దేవాలయం మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబు చైర్ పర్సన్ కు విజ్ఞప్తి చేశారు. కాగా తాము తెలియజేసిన సమస్యల పరిష్కారానికిగాను జెడ్పి చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించినట్టు వైసిపి నేతలు వివరించారు.

# ఇసుక యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉన్నతాధికారులు



**గాజువాక: పెన్ పవర్, ఆగస్ట్ 24**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా , జిల్లా కలెక్టర్ హరేంధర్ ప్రసాద్ , 85వ వార్డు అగనంపూడి ఇసుక యార్డు ను ఆకస్మిక తనిఖీ చేసి పినమడక సచివాలయంలో ఆఫ్ లైన్ ఇసుక బుకింగ్ విధానాన్ని పరిశీలించి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక సరఫరా చేయాలని, మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియజేశారు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు వారు చూడాలని అలాగే ఎటువంటి అవకతవకలు జరిగిన ఎవర్ని కూడా క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక తహసిల్దార్ శ్రీవల్లి , 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర , గొల్లవిల్లి నూకరాజు, లారీ ఓనర్స్, లక్కరాజు గోవిందరాజు, మొల్లి వెంకట అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# సహాయ సరఫరా అధికారికి, సీనియర్ చెకింగ్ ఇన్స్పెక్టర్‌కి ఘన సన్మానం



**గాజువాక: పెన్ పవర్, ఆగస్ట్ 24**

ఆగస్టు 15 వ తారీఖున స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు గ్రహీతలు సర్కిల్ :3 ఏ ఎస్ ఓ కృష్ణ , సీనియర్ చెకింగ్ ఇన్స్పెక్టర్ పద్మను సర్కిల్ :3 రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌక దుకాణదారులు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు గంట్యాడ అప్పలరాజు, సర్కిల్ 3 అధ్యక్షుడు కేతవరపు సతీష్, ట్రెజరర్ మణిబాబు అధ్యక్షతన అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. డీలర్స్ సంఘం ప్రతినిధులు ,డీలర్లు అధికారి పొగడ్తలతో ముంచెత్తారు. డీలర్స్ సంఘం ప్రతినిధులు అధికారులకు లను దుసాలువాను కప్పి , పువ్వుల బొకేలను బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. డీలర్లు అధికారులకు ప్రత్యేక అభినందనలు ,శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలిం చిన జిల్లా కలెక్టర్





**విశాఖ సిటి, పెన్ పవర్,ఆగస్టు 24 :**

అర్ధరాత్రి 25 వ తేదీ ప్రారంభంకానున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద జరుగుతు న్న ఏర్పాట్లను శనివారం పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. డైమం డ్ జూబ్లీ స్టేడియంలో మెయిన్ ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో అక్కడ పరిస్థితు లను గమనించారు. ట్రాక్ పునరుద్ధరణ, బారికే డింగ్, లైట్లు, టెంట్లు, క్యూలైన్ల సునిశితంగా పరిశీలించారు. అధికారులు, ఇతర సిబ్బంది ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న వసతి కేంద్రాన్ని, ఎంపిక సమయంలో కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన కౌంటర్లను చూశారు. ర్యాలీ ప్రారంభం నాటికి పనుల్లో పెండింగ్ లేకుండా ముందుగానే పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. సైన్ బోర్డులను ఏర్పాటు చేయా లని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎంపిక ప్రక్రి యకు వచ్చే వారికి ముందస్తు సమాచారం తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీ.వీ.ఎం.సీ, రెవెన్యూ, పోలీస్, ఈ.పీ.డీ.సీ.ఎల్, స్పోర్ట్స్, వైద్య తదితర విభాగా ల అధికారులు సమన్వయంతో వ్యవహరించా లని, ర్యాలీని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

# సెప్టెంబర్ ఒకటి నుంచి ఏ. ఐ టి యూ సీ జాతీయ సమితి సమావేశాలు





**గాజువాక : పెన్ పవర్,ఆగస్టు 24**

సెప్టెంబర్ ఒకటి నుంచి మూడు రోజుల పాటు ఉక్కు నగరం గురజాడ కళా క్షేత్రం లో ఏ. ఐ టి యూ సీ జాతీయ సమితి సమావేశాలు జరుగు తున్నా యని ఏ. ఐ టి యూ సి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతీయ సమితి ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి. ఎస్ జె ఆచ్యుత రావు తెలిపారు . ఏ. ఐ టి యూ సి జిల్లా సమితి ఆధ్వర్యం లో గాజువాక ఎస్.బి టి హోటల్ లో శనివారం మీడియా సమావేశం జరిగింది. సమావేశం లో ఆఛ్యు త రావు మాట్లాడుతూ ఉక్కు నగరం లో జరుగుతున్న ఏ. ఐ టి యూ సి జాతీయ సమితి సమావేశాలకు దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాలనుంచి 370 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు అని అన్నారు . సమితి సమావేశాలు ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 3 న నగరం లోని సరస్వతీ పార్కు నుంచి కార్మిక ప్రదర్శన, జీవి ఎంసి గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. మూడు రోజుల సమావేశాలలో ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని, ఉక్కు ఐరన్ ఓర్ తో పాటు ఉక్కు కర్మాగారం మనుగడకు అవస ర మైన అన్ని చర్యలు చేపట్టాలని తీర్మానాలు చేస్తామని అన్నారు. సంఘటిత ,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పై చర్చిస్తామని అన్నారు . కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు . జాతీయ సమితి సమావేశాలు వేదికగా కార్మికుల హక్కుల కోసం పోరు సాగిస్తామని అన్నారు . ఇంకా ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె స్టాలిన్ , జిల్లా ఏ. ఐ టి యూ సి నాయకులు కసి రెడ్డి సత్యనారాయణ, కె. రాజ బాబు , జి. ఆనంద్ , తాండ్ర కనక రాజు, పి .దుర్గా రావు , కె. పోతన్న , అప్పా రీ విష్ణు మూర్తి పాల్గొన్నారు.

# వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్, ఆగస్ట్ 24**

జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ దంపతులు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ సంతోషి కుమారి దంపతుల నేతృత్వంలో ఆకుల అప్పల సూరి వారి పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆకుల అప్పలసూరి, సుబ్బరాజు హాజరయ్యారు. వారి చేతుల మీదుగా అన్న సమారాధనను ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుందాం అని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించ వలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరుసు రామలక్ష్మి,పెంటకోట రాజు, రామకృష్ణ, కుసుమ కుమారి, వెంకటలక్ష్మి, గీత, బేబీ, లతా, సుభాషిని,పండురి సత్యవతి, ఉషారాణి, హిమజ,పండురి సత్యవతి, ఉషారాణి, హిమజ, భవాని, బొబ్బిలి స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కృష్ణవేణి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, మురళీ రెడ్డి, గరికి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని ఎంపి సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్లకు వినతి పత్రాలు






**పరవాడ (పెన్ పవర్) ఆగస్టు 24**

సింహాద్రి ఎన్టీపీసీలో పైప్లైన్ నిర్మాణ వలన ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ సర్పంచ్ చింతకాయల సుజాత, మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, ఎంపీటీసీ అర్జిల దేవీ రవి శనివారం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు, ఎమ్మెల్యే పంచకర్లకు వినతి పత్రం అందజేశారు. ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ మత్స్యకారులకు ఎన్టీపీసీ పైపులైన్లు వలన,ఎన్టీపీసీ యాస్ వలన ,ఎన్టీపీసీ కాలుష్యం వలన ,మత్స్యకార జీవనాధారం మైన సముద్రం, ఉప్పుటేరు కలుషితం అవడం వలన తద్వారా మత్స్య సంపద నశించిపోయిందని వివరించారు. ఫలితంగా సముద్రం పైన, ఉప్పుటేరు పైన అధారపడి జీవనం సాగించిన మత్స్యకారులకు చేపల వేట పోయినందున సింహాద్రి ఎన్టీపీసీ లో ఉపాధి కల్పించాలని కోరారు. గతంలో ఇదే విషయంపై మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ 2011 వ సంవత్సరం లో ఎన్టీపీసీ ఎడిఎమ్ గేట్ వద్ద సుమారుగా పదివేలు మంది మత్స్యకారులు వారం రోజులు పాటు , వంట వార్పు, మహ దర్న చేయడం జరిగిందని తెలిపారు. ఆ సమ యంలో నాటి విశాఖపట్నం జీల్లా కలెక్టర్ ముత్యాలమ్మపాలెం మత్స్య కారులకు ఎన్టీపీసీ లో 60 ఉద్యోగాలు కల్పించాలని లిఖితపూర్వకంగా అదేశాలు జారీ చేసిన విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. నేటికీ 13 సంవత్సరాలు అవుతున్న ,ఎన్టీపీసీ యాజమాన్యం ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వలేదని తెలిపారు. వెంటనే స్పందించిన ఎంపి సీఎం రమేష్ ఎన్టీపీసీ సీజీఎం తక్షణమే మత్స్యకారులకు ఉద్యోగాలు ఇవ్వమని ఆదేశాలు జారీ చేసినట్లు ముత్యాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, మత్స్యకార నాయకులు కోవిరి రాయుడు ,వాసుపల్లి నరేంద్ర ,చింతకాయల మహేష్ ,సమ్మంగి సోమేశ్వరరావు, కణితి చినసోమేష్ ,సమ్మంగి అప్పలరాజు ,మైలపల్లి బంగారు రాజు ,చింతకాయల బంగారు రాజు ,చిన్నారావు ,తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.


# రైల్వే సమస్యలపై సమీక్ష



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 24 :**

## అమృత్ భారత్ స్కీం ద్వారా సింహాచలం స్టేషన్ అభివృద్ధి

విశాఖపట్నం డి ఆర్.ఎం కార్యాలయంలో విశాఖ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ భరత్ మరియు విశాఖ ఎమ్మెల్యే గణబాబు, రైల్వే డి ఆర్.ఎం. మరియు ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావే శంలో విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో కొనసా గుతున్న రైల్వే ప్రాజెక్టులు, రైల్వే లైన్ల అభివృద్ధి, తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అమృత్ భారత్ స్కీం కింద విశాఖపట్నం, సింహా చలం స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని సమీ క్షించ మరియు ఇతర రైల్వే సమస్యలపై డి ఆర్.ఎం.తో చర్చించారు. ఎమ్మెల్యే గణబాబు సింహాచలం రైల్వే స్టేషన్, మర్రిపాలెం, గోపాలప ట్నం, కంచరపాలెం, చాకలి గడ్డ, శ్యామ్ నగర్ కాలనీ, వెంకటాపురం మధుం వంటి ప్రదేశాల్లో రైల్వే కు సంబంధించిన పలు అంశాలను మరియు రైల్వే డ్రైనేజీ సమస్య వంటివి శనివా రం సమావేశంలో చర్చించారు.వారితో పాటు సమావేశంలో గాజువాక ఎమ్మె ల్యే, తెలుగుదే శం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు , విశాఖపట్నం పార్లమెంటరీ అధ్యక్షులు గండి బాబ్జి, 56 వార్డ్ కార్పొరేటర్ శరిగడం రాజశేఖర్ పాల్గొన్నారు..




# విభిన్న ప్రతిభావంతుడికి మూడు చక్రాల స్కూటీ వితరణ




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 24:**

మండలం లోని శరభన్నపాలెం గ్రామానికి చెందిన వనగల వెంకటేశ్వర్లు అనే విభిన్న ప్రతిభావంతుడు మూడు చక్రాలు స్కూటీ మంజూరు చేయాలని మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దరఖాస్తులను సమర్పించారు. ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ సానుకూలంగా స్పందించి వెంకటేశ్వర్లు కు రు.1లక్ష 13 వేల విలువైన టీవీఎస్ స్కూటీని శనివారం కొయ్యూరు ఎంపీడీవో కార్యాలయం లో లబ్ధిదారుడికి అందజేశారు. లబ్ధిదారుడు సంతోషంతో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైయస్సార్సీపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా విశ్వేశ్వరరాజు ను నియమించడం హర్షనీయం

**పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందనడానికి నిదర్శనం ఈ నియామకం**

**ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్**





**చింతపల్లి ఆగష్టు 24 పెన్ పవర్**

ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా పాడేరు శాసనసభ్యుడు మత్యరాస విశ్వేశ్వర రాజు నియమితులు కావడం హర్షనీయమని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్ అన్నారు. ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన విశ్వేశ్వర రాజును ఆ పార్టీ నాయకులు కూడా సురేష్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ కూడా సుబ్రహ్మణ్యం లతో కలిసి పాడేరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుంది అనడానికి ఉదాహరణ మత్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకొని నిలబడిన విశ్వేశ్వర రాజుకు, పార్టీ అధినేత ఇచ్చిన హామీ మేరకు 2024లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన విశ్వేశ్వర రాజుకు పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి మన్య ప్రాంతంలో ఎస్సీ సెల్ బలోపేతానికి మరింత అవకాశం కల్పించారన్నారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు విజయడంకా మో గించే విధంగా మా యొక్క ప్రయత్నాలు చేస్తామని, వైకాపాలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సుజాతనగర్‌లో నూతన నివాసాన్ని ఏర్పాటు చేసుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

### అట్టహాసంగా నూతన గృహప్రవేశం









**పరవాడ (పెన్ పవర్) ఆగస్టు 24**

పెందుర్తి ఎమ్మెల్యే పంచికల రమేష్ బాబు సుజాత నగరంలోని గోపాలకృష్ణ నగర్లో నూతన నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. శనివారం ఉదయం సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి పంచకర్ల దంపతులు నూతన నివాసంలో అడుగుపెట్టి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ 96 వ వార్డ్ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు , 97వ కార్పొరేటర్ శ్రీమతి సేనాపతి వసంతా శంకరరావు , 94 వ వార్డు కార్పొరేటర్ బల్లా శ్రీనివాసరావు , 93వ వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్నా , మాజీ జెడ్పీటిసి సభ్యులు రఘు నారాయణరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుఖవాస బుజ్జి , జనసేన పార్టీ వార్డ్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భర్త, అత్తమామలు, ఆడపడుచు వేధింపుల వల్లే భారతి ఆత్మహత్య

### చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్.



**చింతపల్లి ఆగష్టు 24 పెన్ పవర్**

భర్త, అత్తమామలతో పాటు ఆడపడుచు వేధింపులు తాళలేక కర్రి భారతి ఆత్మహత్యకు పాల్పడిందని స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ అన్నారు. మంగళవారం స్థానిక నెయ్యిల వీధిలో నివాసం ఉంటున్న కర్రీ భారతి ఆత్మహత్యకు పాల్పడిన విషయం పాఠకులకు విధితమే. ఈ ఘటనపై భారతి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ను వేగవంతం చేయగా భర్త, అత్తమామలతో పాటు ఆడపడుచుల వేధింపుల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలిందన్నారు. ఆత్మహత్యకు కారకులైన భర్త మణికంఠ, అత్తమామలు వెంకటేష్, అచ్చుమ్మ, ఆడపడుచు విప్పుల వరలక్ష్మి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరి రైతులకు 50 % సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

### వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 24**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లోని గిరిజన రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన రైతులు సద్వినియోగం చే న ు కో వా ల ని వ్యవసాయ యంత్ర పరికరాలు వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్లు డ్రోన్ ఇంప్లిమెంట్స్,పవర్ విడర్, స్ప్రేయర్స్,వాటర్ పంప్ సెట్లు, వరి కోత యంత్రాలు వంటివి గిరి రైతులకు అందించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని దీనిని అవసరమున్న రైతులు అందరూ తమ వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చునని ఏవో మధుసూదన్ రావు తెలిపారు.ట్రాక్టర్లు మోడల్ ను బట్టి రెండు నుంచి 2.5 లక్షల వరకు సబ్సిడీ వస్తుందని అలాగే పవర్ విడర్ కి లక్ష రూపాయలు సబ్సిడీ వస్తుందని అన్ని రకాల వస్తువులకు 50% సబ్సిడీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. కాబట్టి రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా ఉద్యానవన శాఖ అధికారుల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకున్న రైతులకు ఈ యంత్ర పరికరాలు 50% సబ్సిడీతో అందించడం జరుగుతుందని ఏవో టి.మధుసూదన్ రావు తెలిపారు.

# రైతు సేవ కేంద్రాలలో 90 శాతం సబ్సిడీతో రాజ్మా విత్తనాలు పంపిణీకి సిద్ధం!

### మండల వ్యవసాయ అధికారి మధుసూదనరావు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 24**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో గిరిజన రైతులకు 90% సబ్సిడీపై పంపిణీ చేయడానికి రాజ్మా విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని గూడెం కొత్తవీధి మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసిన రాజ్మా విత్తనాలను అన్ని రైతు సేవ కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచామని వాటిని రైతులకు 90% సబ్సిడీతో అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.అర్హులైన గిరిజన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు తీసుకొని రైతు సేవ కేంద్రాల వద్ద రాజ్మా విత్తనాలు తీసుకోవాలని ఆయన తెలిపారు.అలాగే రాజ్మా విత్తనాలు తీసుకునే రైతులు తప్పనిసరిగా తాము వేసిన పంట తాలూకా భూమిని ఈ క్రాప్ నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉందని రైతులు ఈ విషయాన్ని గ్రహించి తాము తీసుకునే 90 శాతం రాజ్మా సబ్సిడీ విత్తనాలను ఎటువంటి దుర్వినియోగం చేయకుండా తప్పనిసరిగా తమ పంట భూమిలో విత్తుకోవాలని ఆయన కోరారు.రాజ్ మా విత్తనాలు విత్తుకున్న తరువాత రైతులు రైతు సేవ కేంద్రాల వద్ద ఉండే వ్యవసాయ శాఖ సిబ్బందికి సమాచారం అందిస్తే మీ పంట పొలాలకు వచ్చి ఈ క్రాప్ నమోదు చేయడం జరుగుతుందని దీనివలన ఎటువంటి పంట నష్టం జరిగిన ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని దీనిని రైతులు అందరూ సద్వినియోగం చేసుకొని ఇక లబ్ధి పొందాలని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టీపీసీ ,హిందూజా సంస్థల యాజమాన్యాలతో సమావేశమైన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల

### బూడిద లారీల కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశం.

### రహదారుల మరమ్మతుకు సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని వినతి.







**పరవాడ ( పెన్ పవర్ ) ఆగస్టు 24:**

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం సింహాద్రి ఎన్టీపీసీ, హిందూజా పరిశ్రమల్లో పర్యటించారు. అనంతరం యాజమాన్యాల ప్రతినిధులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. పవర్ ప్లాంట్ ల నుండి వచ్చే యాష్ పాండ్, దుమ్ము దూళి నుండి స్థానిక ప్రజల కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాలవలస, దేవాడ, నమ్మి దొడ్డి, తదితర గ్రామాల ప్రజల ఎంపీ, ఎమ్మెల్యేకు పరిశ్రమల కాలుష్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవర్ ప్లాంట్ పారిశ్రామికవేత్తలతో చర్చించారు. కాలుష్య నివారణకు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.హిందూజా కి రైల్వే లైన్ వేస్తే పొల్యూషన్ తగ్గుతుందని సంస్థల ప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకురావడంతో అందుకు కేంద్రం తో చర్చిస్తానని ఎంపీ తెలిపారు. ఫార్మా, ఎన్ టి పి సి, హిందూజా పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకునేందుకు వారం రోజులపాటు అన్ని కంపెనీలకు సందర్శిస్తాం అని వెల్లడించారు. లంకెలపాలెం నుండి అసుకపల్లి వెళ్లే రహదారి బూడిద లారీలు రవాణా కారణంగా పూర్తిగా శిథిలావస్థకు చేరి పెద్దపెద్ద గుంతలు పడడంతో వాటి మరమ్మతుకు సిఎస్సార్ నిధులు కేటాయించాలని సింహాద్రి ఎన్టీపీసీ ప్రతినిధులను కోరారు. రహదారుల మరమ్మతుకు నిధులు కేటాయిస్తామని ఎన్టిపిసి ప్రతినిధులు వెల్లడించారు. ఈ పర్యటనలో నాయకులు మాదంశెట్టి నీలబాబు,పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, సిరపురపు అప్పలనాయుడు,కన్నూరు వెంకటరమణ, నగిరెడ్డి చిన్నారావు, వియ్యపు చిన్న,కాకి బాబు, మోటూరు సన్యాసినాయుడు,బుగిడి రామ గోవిందరావు,రెడ్డి శ్రీను,కరణం నరసింగరావు, వర్రి పరదేశినాయుడు,మడక రమణ, వెన్నెల నరసరావు, గొంతిన రాము,టీడీపీ, బీజేపీ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీ.వీ.ఎం.సీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు



**విశాఖ సిటీ, పెన్ పవర్,ఆగస్టు 24 :**

మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లో , అన్ని జోనల్ కార్యాలయా లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ( పి.జి.ర్.సి) నిర్వహణను ఆగస్టు 26 వ తేదీ సోమవారం నాడు రద్దు చేయడమై నదని జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమా ర్ శనివారం తెలిపారు.ఆగస్టు 26 అనగా సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో, అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పి.జి.ర్.సి) నిర్వహణను ఆగస్టు 26 తేదీ సోమ వారం నాడు రద్దుచేయడమైనదని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించవలసిం దిగా కమిషనర్ తెలియజేశారు.

# అచ్చుతాపురం ఘటనపై మాజీ సీఎం.. వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే గణబాబు

### మీడియా సమావేశంలో ఘాటుగా విమర్శలు






**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 24**

అచ్యుతాపురం ఫార్మసి ఘటనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు తీవ్రంగా ఖండించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. రెండు నెలలు కొత్త ప్రభుత్వం, అధికారి యంత్రాంగం సరిగ్గా పనిచేయలేదు అన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో వారు అద్భుతమైన పాలన అందించినట్లు చెప్పుకోవడంపై తీవ్రంగా విమర్శించారు. గత ఐదు సంవత్సరాలగా జగన్ మోహన్ రెడ్డి పరదాలు చాటున తిరిగి, అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు మీడియా సమావేశం ఏర్పాటు చేయని జగన్ రెడ్డి ప్రతిపక్షంలోకి వచ్చాక విలేకరులతో మాట్లాడటం, బయటికి రావడం వింతగా ఉందనన్నారు. ఎల్జి పాలిమర్స్ బాధితులుకు న్యాయం చెయ్యకపోగా తిరిగి వారిపై వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టిందని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆ కంపెనీ మీద కేసులు పెట్టడం ఆనవాయితీ, కానీ ఎల్జీ ఫార్మర్స్ విషయంలో సామాన్యులపై కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఎల్జి దుర్ఘటనపై సై లెవెల్ కమిటీ ఇచ్చినటువంటి రికమండేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇన్స్పెక్టర్ యాటీషన్ కమిటీ, ఫైర్ డిపార్ట్మెంట్ అన్నింటిని ఒకచోట చేర్చి కమిటీని వేస్తే మోనిటర్ చేసేటటువంటి వ్యవస్థకు సంబంధించి జీవో ని అమలు అమలు కానీ కుంట చేశారని అన్నారు. అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్ జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాట్లాడుతూ జనవరి నుంచి మూడు త్రైమాసికాలు డబ్బులు పడలేదని, ఏప్రిల్ ఎలక్షన్లు జరిగాయని సంగతి మర్చిపోయి మాట్లాడటం నిజంగా జగన్ రెడ్డికే చెందుతుందన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వేగ్ ఎలిగేషన్ చేసేవారని ప్రతిపక్షంలో వచ్చిన తర్వాత కూడా అదే అబద్ధాలను చెబుతూ ప్రజల్లోకి వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నారని నిన్న ఫార్మా సంఘటన చూస్తే కనిపిస్తుందన్నారు. గత ఐదేళ్లలో మీడియా ముందుకి ఎప్పుడైనా జగన్ రెడ్డి వచ్చారా అని విలేకరుల సమావేశంలో గణబాబు ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలపై మొసలకన్నీరు కారుస్తున్నారని, గాయాలతో ఉన్న వ్యక్తులకు పరామర్శించడానికి వచ్చినప్పుడు వేకిలి నవ్వులు నవ్వుతూ తూతూ మంత్రంగా పర్యటన ముగించుకొని వెళ్లే ఆనవాయితీ అని గణబాబు విమర్శించారు.

# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సి.పి

### పోర్ట్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ





**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 24 :**

పోర్టు స్టేడియం నందు జరుగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన నగర పోలీస్ కమిషనర్ డా.శంఖ బ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. ఈ నెల ఆగస్టు 26 నుంచి వచ్చే నెల సెప్టెంబరు 5 వరకూ 11 రోజులు పాటూ నగరంలో గల పోర్టు స్టేడియం నందు జరుగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగనున్న నేపథ్యంలో సి పి స్వయంగా సదరు ర్యాలీ నిర్వహించబోవు ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికా రులతో కలిసి సమీక్షించారు.ఇందులో భాగము గా అభ్యర్థులకు యెటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలు పరిశీలించారు , ప్రతీ రోజూ హాజరగు అభ్యర్థులు సంఖ్య , అందుకు తగ్గా వసతు లను, తొక్కిసలాటకు తావు లేకుండా ఏర్పాటు చేసిన బ్యారికేడింగ్ , ఇతర అవసరమైన వసతు లను పరిశీలించి, ఆర్మీ అధికారులతో ఇతర భద్రతా ఏర్పాట్లను చర్చించి, సంబంధిత పోలీసు అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

## పాడేరు ఎమ్మెల్యేకు సాలువాతో సత్కారం...



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 24**

నూతనంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గా నియమితులైన పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు ని రాష్ట్ర వైసీపీ ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడా.సురేష్ కుమార్ వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి సుబ్రహ్మణ్యం బొకే యిచ్చి శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అధ్యక్షులుగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మీకు తోడుగా ఎల్లవేళలా పనిచేస్తామని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు ఈ సందర్భంగా తెలియజేశారు.

## గిరిజన రైతుల ఆర్థిక స్థితి వృద్ధి పెంపుపై జనసేన ఆలోచన.!

### అరుకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ ఇంచార్జ్ వంపురి గంగులయ్య!



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 24**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన రైతుల ఆర్థిక స్థితి వృద్ధి పెంపుదలపై సృజనాత్మక సంపద సృష్టి పై జనసేన పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆ పార్టీ అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ వంపూరు గంగులయ్య తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తుందని గిరిజన ప్రాంతాలలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటానికి జనసేన పార్టీ ప్రధాన ఆలోచన చేస్తుందని ఒక ప్రాంతపు బౌగోళిక స్వరూపం ద్వారా ఉద్యానవనాల పంటలు స్థానిక సాంప్రదాయ సేంద్రియ పంటలు నికర ఉత్పాదన ప్రస్తుత ప్రపంచీకరణలో చాలా విలువైన సంపదగా జనసేన భావిస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకుని గిరిజన రైతులతో కలిసి ఒక గొప్ప సంపద సృష్టి అంశంగా మలుచుకోవడానికి అలాగే పూర్వీకుల సేద్యపు విధానంపై సమగ్ర అధ్యనాన్ని చేస్తున్నామని గంగులయ్య తెలిపారు.రాబోయే రోజుల్లో గిరిజన ప్రాంతాలలో గిరిజనులు ఆర్థిక స్థితి సంపద సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టే విధంగా చర్యలు ఉంటాయని వ్యక్తులకు సహాయ పడకపోవచ్చు కానీ వ్యవస్థను బలోపేతం చేస్తూ సృజనాత్మక సంపద సృష్టికి జనసేన కృషి చేస్తుందని అందుకు ప్రధానంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శనీయమైన సిద్ధాంతాలు పాటిస్తూ గిరిజన ప్రాంతాలలో గిరిజనుల ఆర్థిక స్థితి బలోపేతంపై జనసేన దృష్టి సారించి వారిని ప్రగతి పథంలో ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనిపైన ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని అరుకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ ఇంచార్జ్ వంపూరి గంగులయ్య తెలిపారు.

## ఈనెల 26వ తేదీన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**అనకాపల్లి(పెన్ పవర్), ఆగస్టు 24**

ప్రతి సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ లో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రాణహాని రహితం ఆయుర్వేదం

## ఆదర్శ లో ముగిసిన ఔషధ మొక్కల జాతీయ సదస్సు











**గంగవరం/ గోకవరం, పెన్ పవర్ ,ఆగస్టు 24:**

ప్రస్తుత ఆధునిక యుగంలో ఆయుర్వేదముకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రాణహాని లేని వైద్యం ఆయుర్వేద వైద్యమని ఫార్మసీ ఆచార్యులు డాక్టర్ అచ్యుత కుమార్ ,డాక్టర్ బాలకృష్ణయ్య, డాక్టర్ భాను కిరణ్ అన్నారు.

గోకవరం మండలం కొత్తపల్లి లో గల ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు అధ్యక్షతన గత రెండు రోజులుగా జరుగుతున్న ఔషధ మొక్కలపై జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది .ముగింపు సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ అచ్యుత కుమార్ ,డాక్టర్ బాలకృష్ణయ్య, డాక్టర్ భాను కిరణ్ బి ఫార్మసీ తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన చిత్రపటాల ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ఆయుర్వేద పద్ధతిలో ఉపయోగించే గానుగ నూనెతో మర్దన, తులసితో జలుబు, దగ్గు నివారణ మార్గాలు, కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ ,ఆధునిక పద్ధతిలో వనమూలికలను ఉపయోగించి వాటిలో ఉన్న రసాయన మూలకాలను వివిధ పద్ధతుల ద్వారా వేరు చేసే విధానాలను, వనమూలికల సంబంధించిన సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు వివరించారు .ఈ సందర్భంగా చరణి (సరస్వతి) జర్నల్ క్లబ్ యువ గళం అనే శీర్షికను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. అనంతరం జాతీయ సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. డాక్టర్ అచ్యుత కుమార్, డాక్టర్ బాలకృష్ణయ్య, డాక్టర్ భాను కిరణ్, డాక్టర్ త్రినాధరావు లను ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ కనకరాజు, కార్యదర్శి నాగమణి, డైరెక్టర్లు హారిక ,సంతోష్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ సృజని, ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అధ్యాపక బృందం కామేష్, ప్రేమ్ కుమార్ ,డాక్టర్ పైడిరాజు, విజయ్ కుమార్, డాక్టర్ గణేష్, వలస రెడ్డి, నవీన్, సంకీర్తన, భార్గవి ,దీప్తి, రామలక్ష్మి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలే ఈ దేశానికి పట్టుగొమ్మలు

## 13,326 గ్రామసభలు ఒకేసారి జరగటం హర్షనీయం

### జనసేన పార్టీ నాయకులు డాక్టర్ వంపూరు గంగులయ్య

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 24**



దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని జాతిపిత మహాత్మా గాంధీ అన్న మాటలను గుండెల్లో ఉంచుకొని గ్రామాల అభివృద్ధి కొరకు ఉపముఖ్యమంత్రి పవర్ కళ్యాణ్ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొని పంచాయతీల అభివృద్ధికి ముందడుగు వేస్తున్నారని అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకే రోజు 13,326 పంచాయితీలకు ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించడం రైతుల సేద్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం అనుసందానించడం గొప్ప సాహసమే అవుతుంది అని తెలిపారు.రాజీలేని ఆలోచన విధానంతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దూసుకుపోతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి,పంచాయితీలకు స్థిరాస్తి సంపద పెంపు పై ఇంతవరకు ఏ ప్రభుత్వం ఆలోచించిన దాఖలాలు లేవు. చరిత్రలో ఇదే మొట్టమొదటి సారి.ఇటువంటి విషయాలు గిరిజన ప్రజలు బలంగా విశ్వసించాల్సినవి అలాగే ఇంతకు ముందు ప్రభుత్వ హయంలో గ్రామ సర్పంచ్ లు స్థానిక గ్రామాలలో తలెత్తుకోలేని దుస్థితి వారి అధికారాలు,పంచాయితీ నిధులు మళ్లింపు వంటి అనేక అక్రమాలు చేసింది.ఈ విషయం వైసీపీ నాయకులతో సహా అందరికీ తెలిసిందే! అయితే గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో కొన్ని చోట్ల సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా చూశాం. ఇటువంటి విషయాలు గమనించిన సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులకు సిసలైన రాజకీయాలపై ఇప్పటికైనా గుర్తించాలని ఈ సందర్భంగా కోరుతున్నాం.మన గిరిజన ప్రాంతంలో కూడా అనేక పంచాయితులలో స్థానిక జనసేన పార్టీ నాయకులు గ్రామ సభలలో పాల్గొన్నారు.అనేక విషయాలు గ్రామసభలో చర్చకొచ్చినవిషయం ప్రజలకు తెలుసు ఇకపై ఉపాధి హామీ పథకం నిధులు మళ్లింపు వంటి అంశాలపై జనసేన పార్టీ నాయకులు స్వచ్ఛందంగా సోషల్ ఆడిట్ కూడా చేస్తారు. వాస్తవాలు ప్రజలకు తెలియజేస్తారు. ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం పై పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారు.డిప్యూటీ సిఎం శాఖలో అవకతవకలేమైన జరిగితే అటువంటి విషయాలపై కూలంకషంగా పార్టీకి మరియు ఉప ముఖ్య మంత్రికి కొన్ని గంటల్లోనే తెలియజేస్తారు. అటువంటి అంశాలు వన్ వే ట్రాక్ సోషల్ మీడియా విధానంతో సమన్వయం చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటారు.గిరిజన గ్రామాల అభివృద్ధిపై దృష్టి వున్న నాయకులెవరూ అయిన కూడా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గ్రామీణాభివృద్ధి శాఖ,పంచాయితీ రాజ్ శాఖ ఎందుకు ప్రత్యేకంగా తీసుకున్నారో ఇప్పటికే అర్ధమయ్యి వుంటుందని ఆశిస్తున్నాం అన్నారు.

# జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం

## చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య

**చింతపల్లి ఆగస్టు 24 పెన్ పవర్**



ఈరోజు జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం లో పాల్గొన్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్మా చిక్కుళ్ళు వేసే సీజన్ కాబట్టి వెంటనే రాజ్మా చిక్కుళ్ళు సరఫరా చేయాలి జిల్లా అధికారులను కోరారు .ఈ వారంలో విత్తనాల సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు.అదే విధంగా ఎరువులు సరఫరా చేయాలని , గిరిజన ప్రాంతాల్లో ఉన్న చింతపల్లి మండలం తాజంగి, కొయ్యూరు మండలం కించవానిపాలెం,లుబ్బర్తి, రిజర్వాయర్లు లో చేపపిల్లలు వేసి గిరిజన మత్స్యకారులు సంఘాలకు ఆర్థిక పరిపుష్ట కల్పించాలనీ కోరారు.దీనిపై జిల్లా మత్స్యశాఖ అధికారి స్పందించి రాజ ఒమ్మంగి రంపచోడవరం లో గల చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలు నుండి చేపపిల్లలు తెచ్చి ఆయా రిజర్వాయర్లు లో వేస్తామని హామీ ఇచ్చారు.అదే క్రమంలో డౌనూరు నుండి చింతపల్లి వరుకు మరియు ఆర్ వి నగర్ నుండి సీలేరు వరకు గల ఆర్ బి రోడ్డుకు ఇరువైపులా జంగిల్ పెరిగి పోయి ప్రయాణికులకు ఇబ్బంది గా ఉందనీ,ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈప్రాంతలలో, జంగిల్ కటింగ్ చేయాలని ఆర్ బి అధికారులను కోరడం జరిగింది.త్వరలో జంగిల్ కటింగ్ కు తగు చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు తెలిపారు.ఆర్వినగర్ నుండి నూతిబంద వరకు రోడ్డు రిపేర్లు చేయడానికి 14 కోట్లు గౌరవ కలెక్టర్ గారు మంజూరి చేయడం జరిగిందని, గౌరవ కలెక్టర్ గారు అనుమతి ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆర్ బి అధికారులు తెలిపారు.

## ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శ కంగా వ్యవహరించండి

### అగనంపూడి ఇసుక డిపోను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా







**విశాఖ సిటి,పెన్ పవర్, ఆగస్టు 24**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా వ్యవహ రించాలని, ప్రక్రియను సజావుగా నిర్వహిం చాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన ఇసుక డిపోను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి సందర్శిం చారు. అక్కడ అనుసరిస్తున్న విధానాలను, అవలంబిస్తున్న పద్ధతులను పరిశీలించారు. ఇసుక నిల్వలు, సరఫరా విధానం, బుకింగ్ ప్రక్రియ ఇతర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. లోడింగ్, బుకింగ్ ప్రక్రియలు వేర్వేరు గా నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన సమీపంలో ఉన్న పినమడక సచివాలయాన్ని సందర్శిం చారు. అక్కడ జరుగుతున్న బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. బిల్ బుక్కులను, రసీదు బుక్కులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇసుక సరఫరా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగురూకత వహించా లని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 58 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ క్రమంలో ఇసుక కోసం వచ్చిన పౌరులతో ముకేశ్ కుమార్ మీనా మాట్లాడారు. అక్కడ పరిస్థితుల గురించి, అధి కారులు, సిబ్బంది సహకారం ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, మైన్స్ విభాగం అధికారులు, సిబ్బంది వారి వెంట ఉన్నారు.

# ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం పై అవగాహన!

## పిఆర్ జెఈ జ్యోతి బాబు,సర్పంచ్ రామకృష్ణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 24**

అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పివిటిజిల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీఎం జాన్ మాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పి ఆర్ జె ఈ కిముడు జ్యోతి బాబు కోరారు. గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భీమవరం,నల్లబిల్లి గ్రామాలలో స్థానిక సర్పంచ్ కుందరి రామకృష్ణ,ఎంపీటీసీ భీమారావు ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పివిటిజి గిరిజనులకు మంజూరు చేశారని ఈ కార్యక్రమం కింద పివిటిజి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక ప్రజా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పన ఏర్పాటు చేయటం జరుగుతుందని దీనిపై ప్రత్యేక అవగాహన కల్పించాల్సిందిగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి పీవిటీజి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ కృష్ణ,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ పడాల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెల్ఫర్ అసిస్టెంట్ పాత్రుడు,మహిళా పోలీస్ భారతి, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# వివేకా డిగ్రీ ఎన్ సి సి విద్యార్థుల ప్రతిభ



**కందుకూరు పెన్ పవర్, ఆగస్ట్ 24**

ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల శ్రీ వివేక డిగ్రీ కాలేజీ నందు ఎన్ సి సి యూనిట్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే బి సర్టిఫికెట్ కు 24 మంది పాల్గొనగా 24మంది ఉత్తీర్ణత సాధించారని విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీరాలలో జరిగిన వి ఆర్ ఎస్ వై ఆర్ ఎస్ కళాశాల నందు జరిగిన బి సర్టిఫికెట్ టెస్ట్ లో శ్రీ వివేకా డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు కవాతు రైఫిల్ పరీక్ష, ఆబ్జెక్టివ్ పరీక్ష ల నందు అద్భుతమైన ప్రదర్శన కనపరచి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కళాశాలకు ఎంతో గర్వకారణం గా ఉందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వారిని విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి 34 ఆంధ్ర బెటాలియన్ పుష్పరాజు , పిఎస్ హెమ్లుం సింగ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పొన్నూరు అర్బన్

# నూతన సీఐ రవి కిరణ్



**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 24**

పొన్నూరు అర్బన్ సీఐ గా కే. రవి కిరణ్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఇప్పటి వరకు గుంటూరు రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై పొన్నూరు పోలిస్ స్టేషన్ కు వచ్చారు.ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న భాస్కర్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రవి కిరణ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు.పట్టణంలో ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ చేసి సమస్యలు రాకుండా చూస్తానని అన్నారు.

# ఘనంగా డీ వి సీ హాస్పిటల్ 6వ వార్షికోత్సవం

**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 24**

డీ వీ సీ హాస్పిటల్ 6 వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్డియాక్ ఐ సీ యూ ను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకోసం దూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఎంతో కృషి చేశారన్నారు. తండ్రి ఆశయాలను ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ముందుకు తీసుకెళ్తున్నారు. డివిసి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయం అని కొని యాడారు .ఆరోగ్యశాఖను వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో అనారోగ్య శాఖగా మార్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యప్రదేశ్ గా మారుస్తాం అని చెప్పారు. శిశు మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.అమరావతి హెల్త్ సిటీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులు నిర్వహిస్తామన్నారు. పొన్నూరు నియోజవర్గ శాసనసభ్యులు సంఘం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆరేళ్ల ప్రయాణం ఎంతో సంతృప్తి కలిగించింది. కోవిడ్ సమయంలో కూడా వైద్యం అందించామన్న తృప్తి మిగిలింది. తక్కువ వ్యయంతో అత్యున్నత వైద్యం అందించాలనేది మా లక్ష్యం అన్నారు. డివిసీ హాస్పిటల్ క్రిటికల్ కేర్ ద్వారా ఎందరో ప్రాణాలు కాపాడింది. సంగం డెయిరి మాకు ఆత్మ సంతృప్తినిచ్చిన సంస్థ – ఈ వ్యవస్థ బతికితేనే వేల కుటుంబాలు బాగుంటాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దూళిపాళ్ళ జ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ సి. హెచ్ శ్రీనివాస్, వివిధ వైద్య విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# “విద్యార్థుల”విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి...!

## కొమ్మిక ఆశ్రమ పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్

## ఐటిడిఏ పిఓ వి అభిషేక్ ఆదేశం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 24:**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ స్పష్టం చేశారు. మండలంలో శనివారం పర్యటించి కొమ్మిక, రావణా పల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమం పాఠశాలను తనిఖీ చేశారు. కొమ్మిక ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం, తెలుగు పాఠ్యాంశాలను బోధించారు. సాంఘిక శాస్త్రంలో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్ సింహాచలానికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఏ టి డబ్ల్యూఓ ఆదేశించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం రావణా పల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంతకుముందు కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. మలేరియా మరణాలు జరగకుండా తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే బాలారంలో నిర్మాణంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్ భవనాన్ని వివో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శివసాయిలో ఘనంగా

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు24**

పట్టణంలోని ఓవిరోడ్డు నందు గల శ్రీ శివసాయి ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థుల చేత శ్రీకృష్ణుని, గోపికల వేషధారణతో సాంస్కృతిక నృత్యప్రదర్శనలు నిర్వహించారు. వాటితో పాటు ఉట్టి కొట్టే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శివరామయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ విశేషాలను తెలియజేస్తూ పిల్లలకు తమ సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు శివరామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్‌లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 24**

స్థానిక పామూరు రోడ్డు లోని బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు శనివారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు బాలకృష్ణుడు గోపికల వేషధారణలతో పాఠశాల ప్రాంగణమంతా సందడి చేశారు. ఈ సందర్భంగా ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ మానవాళికి అందించిన గీతా సారాంశం అనుసరించి ప్రజలు నడుచుకుంటే మానవజాతి సన్మార్గంలో నడుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు, స్కూల్ డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్, సునీత, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# పొదిలిలో ఘనంగా కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు






**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 24**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువనేత కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పొదిలిలో ఘనంగా జరిగాయి పొదిలి పట్టణ శివారులోని మాదాల వారి పాలెం గ్రామం వద్ద నుండి పట్టణం లోని విశ్వనాధపురం, పాత బస్టాండ్, చిన్న బస్టాండ్, కాటూరి వారి పాలెం గ్రామం వరకు విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో అట్టహాసంగా, పోటా పోటీగా నిర్వహించారు ఆయా వేడుకల్లో విగ్నేష్ రెడ్డి పాల్గొని తన బర్తడే కేకులను కట్ చేసి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలకు పంచి పెట్టారు అలాగే తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కూడా విగ్నేష్ రెడ్డి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు పట్టణంలో విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు నేతృత్వంలో, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన గట్టి పోలీసు

## బేస్తవారిపేట తహశీల్దార్ బాధ్యతలు చేపట్టిన జితేంద్ర



**బెస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 24:**

బేస్తవారిపేట మండల నూతన తహసిల్దారుగా ఎ.జితేంద్ర కుమార్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా మార్కాపురం ఎన్ఫోర్స్మెంట్ డీటీగా పనిచేస్తున్న జితేంద్రకుమార్ ను పదోన్నతి పై జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సయా బెస్తవారిపేట తాసిల్దారుగా నియమించారు. ఆయన బాధ్యతలు చేపట్టి సందర్భంగా మండలంలోని వీఆర్వోలు ఆయన ఘనస్వతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దారు జితేంద్ర కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.రెవిన్యూ సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని జితేంద్ర కుమార్ తెలిపారు.

## బేస్తవారిపేట ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రవీంద్రారెడ్డి



**బెస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 24**

బేస్తవారిపేటమండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా రవీంద్రారెడ్డి నీ ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నియమించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆయన బాపట్ల జిల్లా కొల్లూరు నుండి బదిలీపై రవీంద్రారెడ్డి బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రవీంద్రారెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోనీ 19 గ్రామ పంచాయతీలలో శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన,అందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎస్సై స్పష్టం చేశారు. బేస్తవారిపేట మండలం లోని గ్రామాలలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు, పేకాట, గంజాయి అమ్మకాలు లాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు ప్రజల దృష్టికి వస్తే తమకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై రవీంద్రారెడ్డి ప్రజలను కోరారు.

## సెప్టెంబర్ 14 జాతీయ అదాలత్ పోలీస్ అధికారులతో సమావేశం



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 14వ తేదీన జరగబోయే సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ తరపున గిద్దలూరు కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులకు సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు .ఈ సమావేశ ములో ముఖ్య అధ్యక్షులు ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టవలసినదిగా తెలిపారు.ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు కక్షలు వీడి సామరస్య పూర్వకముగా తమ కేసులను రాజీ చేసుకుని, పల్లెలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పవలసిన ఆవశ్యకతను వివరించారు.హెల్మెట్లు తప్పనిసరిగా వాడవలసినదిగా ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించవలసినదిగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిబి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ ఇరు పార్టీలు పరస్పరం ఒకరి మీద మరొకరు ఆవేశంలో పెట్టుకున్న కేసులను రాజీ చేయడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని , కక్షిదారులు ఈ అవకాశమును వినియోగించుకుని తమ తమ కేసులను రాజీ చేసుకోవలసినదిగా తెలియజేశారు.సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు,బ్యాంకుల ప్రీ లిటిగేషన్ కేసులు ' బిఎస్ఎన్ఎల్ ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ ఇన్స్పెక్టర్ కే .సురేష్ గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి. ఫణికుమార్ ,కోమరోల్ యస్.ఐ కె.మధుసూధన రావు కంభం ఎస్సై బి. నరసింహారావు రాచర్ల బేస్తవారిపేట ఎస్సైలు అర్ధవీడు హెడ్ కానిస్టేబుల్ కోర్టు కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### రామాయపట్నం హైస్కూలులో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 24:**

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వర్కర్ వీరమల్లు రవీంద్ర అన్నారు. ఉలవపాడు మండలంలోని రామాయపట్నం ప్రభుత్వ హైస్కూల్ నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారి అధ్యర్యంలో స్కూల్ విద్యార్థులకు క్షయవ్యాధి, హెచ్.ఐ.వీ /ఎయిడ్స్ మరియు రక్తదానం మొదలగు వాటిపై అవగాహనా కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు సహకారంతో శనివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యాధులకు గురికాకుండా, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగతి పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆయన తెలియజేశారు. స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుచు హెచ్.ఐ.వీ/ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకోను వ్యాధి అని ఈ వైరస్ ఒకరినుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా మాత్రమే వ్యాప్తి చెదుతుందన్నారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వారి పట్ల సమాజంలో వివక్షత మరియు చిన్నచూపు తగదని, ప్రతిఒక్కరు అలాంటివారికి సహాయ సహకారాలు అందించాలని ఎయిడ్స్ తో జీవిస్తున్నవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్యం వారు ఉచితంగా ఆర్ట్ మందులు ప్రతి నెల ఉచితంగా పంపిణి చేస్తోందని తెలిపారు. కనుక విద్యార్థులు చెడు అలవాట్లుకు గురికాకుండా మంచిమార్గంలో ఉన్నంత స్థాయిలో ఉండాలని లింక్ వర్కర్ వీరమల్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన మరియు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, చైల్డ్ ఫండ్ లింక్ ఇండియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డవరంలో డెంగ్యూ జ్వరం పై ప్రజల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ ఈ మధుసూదన్ రావు



**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ ఆగస్టు 24**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలో డెంగు జ్వరం పై డాక్టర్ ఈ మధుసూదన్ రావు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇలా సలహాలు ఇచ్చారు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి ప్రధానంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామ ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ డెంగ్యూ జ్వరం అనేది దోమ ద్వారా సక్రమించి మనిషిని బాధాకరమైన శారీరికంగా బలహీనమైన పరిచయం చేస్తుంది ఈ జీసస్ దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుంది అధిక జ్వరం తలనొప్పి కండరాల నొప్పి దీని లక్షణాలు కొన్ని సీనియర్ కేసుల్లో రక్తస్రావం కూడా కనిపిస్తుంది ఈ వైరస్ లో వేస్ట్ మెయిల్ ఇన్ఫెక్షన్ ఇల్లు ఫీవర్ కి కారణాలవుతాయి డెంగ్యూ జ్వరం లక్షణాలు పది రోజుల వరకు ఉంటాయి కొన్నిసార్లు డెంగ్యూ జ్వరం లక్షణాలు తేలికపాటి లక్షణాల్లో కూడా ఉంటాయి ఒక్కోసారి తీవ్రమైన సమస్యలను ఎదుర్కునే అవకాశం ఉంటుంది అధిక జ్వరంతోపాటు రక్తనాళాలు దెబ్బ తినటం చిగుళ్ల నుండి రక్తస్రావం కాలేయం పెద్దదిగా మారటం వంటి సమస్యలు ఉంటాయి ఇదే డెంగ్యూ ఫోక్రోమాగా మారే ప్రమాదం ఉంది గర్భిణీ స్త్రీలు కూడా ఈ జ్వరం భార్యని పడే అవకాశం ఉంది డెంగ్యూ బాధని పడిన వాళ్లు వివిధమైన రక్త పరీక్షలు ద్వారా ద్వారా తీవ్రతను గుర్తించవచ్చు దానికి అనుగుణంగా చికిత్స తీసుకోవాలి అయితే ఇన్ఫెక్షన్ చికిత్సకి నిర్దిష్టమైన ఔషధం లేదని డెంగ్యూ జ్వరం ఉన్నట్లు గుర్తిస్తే తగిన విశ్రాంతి తీసుకోవాలి పుష్కలంగా ద్రోణాలు త్రాగాలి ఏమైనా ఇబ్బంది కరమైన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి డాక్టర్ సలహాలు లేకుండా సొంతంగా మందులు వాడకూడదు దోమకాటు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నాము ఇలా చేస్తే డెంగ్యూ జ్వరం భార్యను పడకుండా ప్రజల అమరమతంగా ఉండాలని కోరుకుంటూ మీ డాక్టర్ ఈ మధుసూదన్ రావు దొడ్డవరం.

## శ్రీ రాధాకృష్ణుల కళ్యాణ మహోత్సవానికి బైరెడ్డి, దారపనేనికి ఆహ్వానం



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 24**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో శ్రీ ఆవుదేవర మరియు శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి సందర్భంగా రాధాకృష్ణుల కళ్యాణ మహోత్సవము సోమవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, బాలాజీ జ్యువెలర్స్ ప్రొప్రైటర్ గుత్తి వెంకటరాజాలకు శనివారం దార పనేని క్యాంపు కార్యాలయంలో శ్రీ ఆవుదేవర మరియు శ్రీ రాధాకృష్ణ దేవాలయం నిర్వహణ కమిటీ వారు తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల కొండయ్య (పెద్దాయన) కొండల్ రావు, శివకృష్ణ, సురేష్, మనోజ్, మల్లికార్జున, ప్రభాకర్, మహేంద్ర, బొడ్డు కళ్యాణ్ ఆహ్వాన పత్రిక అందజేశారు.

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 24**

కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం వాస్తవ్యులు ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు, రత్నకుమారి దంపతుల ద్వితీయ పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి డాక్టర్ సంధ్య, పామూరు మండలం వెంకటాపురం వాస్తవ్యులు చెన్నం శెట్టి వెంకట నారాయణ, విజయలక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు డాక్టర్ వీర నరేంద్ర వర్మ ల వివాహ వేడుకలు పామూరులోని పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపం నందు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారథి, డాక్టర్ గద్దె ఏడుకొండలు, పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులు, అల్లు శ్రీనివాసులు దంపతులు, బుజ్జి బ్రదర్స్, శ్రీరామ్ వారి బంధుమిత్రులు, చెన్నం శెట్టి వారి బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## కుంచేపల్లి సర్పంచ్ నివాసంలో ఘనంగా విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 24**

కుంచేపల్లి గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ నివాసంలో శనివారం నాడు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి సర్పంచ్ కాంతమ్మ నివాసముంటున్న పొదిలి పట్టణంలో విగ్నేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పాల్గొన్న విగ్నేష్ రెడ్డి సర్పంచ్ కాంతమ్మ, ఆమె తనయుడు రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ లు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంతమ్మ భర్త డేవిడ్, తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కమీషనర్ గా వెంకట దాస్ ఉద్యోగ బాధ్యతల స్వీకారం

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గిద్దలూరు నగర పంచాయతీ నూతన కమిషనర్ గా వెంకట దాస్ శనివారం నాడు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు "వెంకట దాసు కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.



# టిఆర్ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు24**

పట్టణంలోని తిక్కవరపు రామి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శనివారం సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక బృందాన్ని గణిత అధ్యాపకులు బొప్పరాజు వెంకట కాశీ రత్నం ఆహ్వానించగా కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి తల్లిదండ్రులకు మీకు బంగారు భవిష్యత్తుకు ప్రణాళిక వేసుకొని సమాజ సేవలో కూడా ముందుకు రావాలని దేశము నాకు ఏమి ఇచ్చింది అని కాకుండా దేశానికి మనం ఏమి ఇచ్చాము అని ప్రశ్నించుకోవాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థినీ విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. చరిత్రలో ఒక పేజీని సొంతం చేసుకోవాలని పంతము పట్టాలని ఆ విధంగా ముందడుగు వేయాలని అధ్యాపక బృందము విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు చుండూరి బాబురావు, కలగట్ల హజరత్, పరుచూరి ఉష, దాసరి శిరీష, మాధవి, లక్ష్మి సీతారావమ్మ, శివకుమారి, భాస్కరరావు, అక్రమ్ ఆసిఫ్ విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలో అందరినీ ఆకర్షించాయి.

## సెయింట్ పీటర్స్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్ ఆగస్టు 24**

పట్టణంలోని సెయింట్ పీటర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణాలు చూపరు లను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు షీబా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రకాశం ఎన్.సి.సి కాడెట్స్‌కు సుబేదార్ మేజర్ పుష్పరాజు ప్రశంస



**కందుకూరు పెన్ పవర్, ఆగస్ట్ 24:**

శనివారం నాడు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఎన్.సి.సి సర్టిఫికెట్ల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 ఆంధ్రా బెటాలియన్‌లో ప్రగతి, క్రమశిక్షణ చూపిన ఏకైక కాలేజీ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ నుండి వచ్చిన క్యాడేట్స్ అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా, క్రమశిక్షణలోనూ అగ్రగామిగా ఉన్నారు అని ప్రశంసించారు. శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి కాడెట్లు బి సర్టిఫికేట్ లను ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య, 34 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి అధికారులైన సుబేదార్ మేజర్ పుష్పరాజ్ , హవల్దార్ కిమ్ బహదూర్ థాపా చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందజేయబడ్డాయి. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ 185 (ఎ) కాయ్ మొత్తం 25 మంది కేడెట్లు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన "బి" సర్టిఫికేట్ పరీక్షలో పాల్గొన్నారు. 34 ఆంధ్రా బెటాలియన్ అండర్ లో ఉన్నటువంటి 185 (ఎ) కాయ్ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి క్యాడేట్స్ 100 శాతం ఫలితాలను సాధించడంతో పాటు అత్యధిక మంది క్యాడెట్లు 'ఎ' గ్రేడ్ సాధించారు.క్యాంపస్‌లో ఎన్.సి.సి క్యాడేట్స్ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ, "ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్.సి.సి ప్రారంభం చేసినప్పటి నుండి ప్రతి ఏడాది ఎన్.సి.సి క్యాడేట్స్ ఉత్తమ ఫలితాలను చూపిస్తూ ఉన్నారు అని . ఇది మన ఎన్.సీ.సీ క్యాడేట్స్ ఎన్.సీ.సీ అధికారులు లెఫ్టినెంట్ షేక్ ఇమాంస సంతోష్ కుమార్ ముఖ్యంగా ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ బాధ్యతలను చూసే హెచ్.ఓ.డీ మీరావలి కృషి ఫలితం అని అభినందించారు.

## గీతం విద్యా సంస్థలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**సింగరాయకొండ పెన్ పవర్ ఆగస్టు 24**

స్థానిక సింగరాయకొండ లోని గీతం ఒలింపియాడ్ స్కూల్ నందు శనివారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు బాలకృష్ణుడు గోపికల వేషధారణలతో పాఠశాల ప్రాంగణమంతా సందడి చేశారు. ఈ సందర్భం గా గీతం విద్యాసంస్థల చైర్మన్ జి లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ మానవాళికి అందించిన గీతా సారాంశం అనుసరించి ప్రజలు నడుచుకుంటే మానవజాతి సన్మార్గంలో నడుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ జి లక్ష్మణ్ ప్రిన్సిపాల్స్ తాజుద్దీన్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

**వలేటివారిపాలెం పెన్ పవర్, ఆగష్టు 24**

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్ధక శాఖ కందుకూరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్. విఎస్ చంద్ర శేఖర్ రావు అన్నారు . శనివారం పోకూరు గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పర్యవేక్షించారు . అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానికం గా ఉన్న సవలం మాల్యాద్రి యొక్క డైరీ ఫాం సందర్శించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పోకూరు పశు వైద్యశాలను తనిఖీ చేశారు . పశు వైద్యశాలలో జరుగుతున్న చికిత్స పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే పశు పోషకులకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించారు. పశు పోషకులు అందరూ తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి అని తెలిపారు.పశు భీమా , మినీ గోకులం షెడ్డు వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారి పులి వంశీ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుపమ, పశు సంవర్ధక సహాయకులు అశోక్, చౌడయ్య , మౌనిక, దినేష్ పాల్గొన్నారు.







## నేడే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం ఆదివారం ఉదయం 8.30 గంటలకు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు సమావేశం నిర్వహించ నున్నట్లు ఆసంస్థ కార్యదర్శి తెలిపారు ఈసమావేశంలో ఇంతవరకు మానవతా సంస్థ చేసిన కార్యక్రమాలను సంస్థ సభ్యులకు వివరించి చర్చించడం జరుగుతుందని. కార్యవర్గ సభ్యులతో పాటు సంస్థ లో సభ్యులైన అందరికీ, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సంస్థ యొక్క గొప్ప సేవా కార్యక్రమాలను తెలుసుకొని మీరు కూడా ఇందులో భాగస్వాములు కావాలని కోరారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు ప్రయాణికులు సురక్షితం



**బేస్తవారిపేట,పెన్ పవర్ ఆగస్టు 24**

బేస్తవారిపేట మండలం మోక్షగుండం టోల్గేట్ సమీపంలో శనివారం ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ మోటార్ సైకిల్ తప్పించే ప్రయత్నంలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ లిస్టుకు ఎలాంటి గాయాలు కాక పోవడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమీషనర్ వెంకట దాస్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గిద్దలూరు నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా శనివారం నాడు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన "వెంకట దాసు" గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ "పాముల వెంకట సుబ్బయ్య చాంబర్ కు చేరుకొని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి బాల వీరాంజనేయ స్వామి



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 24**

మర్రిపూడి మండలం లోని చిలంకూరు గ్రామంలో శనివారం నాడు జరిగిన ఒక నిశ్చితార్థ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పి నాగేశ్వరరావు కుమార్తె భాగ్యలక్ష్మి నిశ్చితార్థ వేడుకల్లో మంత్రి బాల వీరాంజనేయ స్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ సిహెచ్ నర్సారెడ్డి, దేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్ వీరనారాయణ, మాకినేని శ్రీను, వై వెంకటరెడ్డి, న్యాయవాది బి దాస్, కే మోహన్ రావు కే భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.